www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | ఆదివారం 11, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 231 | పేజీలు: 08 | వెల: 5/-

## దగ్గుమందుపై నిషేధం

**హైదరాబాద్,జనవరి 10(వార్త వేదిక సూర్య):** ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్- కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్



గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.




# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

**న్యూఢిల్లీ,జనవరి10(వార్త వేదిక సూర్య):** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని..కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన తెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలోసహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి. రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

మిగతా 2లో..

## వైద్యులు సామాజిక బాధ్యత మరవవద్దు

- సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి
- ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,జనవరి10 (వార్త వేదిక సూర్య):** ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని

మిగతా 2లో..






## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

- వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా
- కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా
- మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం

**హైదరాబాద్,జనవరి 10(వార్త వేదిక సూర్య):** కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటి రెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని..

మిగతా 2లో..



## హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,జనవరి 10(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది. హైదరాబాద్, తెలంగాణపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని పెంపొందించడంలో కేటీఆర్ కీలక కృషికి గానూ ఈ ఆహ్వానం అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ది ఇండియా వి ఇమాజిన్ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు భారత్, దక్షిణాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్, సాంస్కృతిక రంగ నిపుణులు హాజరుకానున్నారు. గతంలో ఈ సదస్సుల్లో నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, జైరాం రమేశ్, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించారు.

మిగతా 2లో..




## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

- చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి
- మన స్వాతంత్య్ర యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్

**న్యూఢిల్లీ,జనవరి 10(వార్త వేదిక సూర్య):** మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్య్ర సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర

మిగతా 2లో..

## మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

- భక్తులకు తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక
- జాతరలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా మెడికల్ క్యాంపులు
- వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం





**హైదరాబాద్,జనవరి10(వార్త వేదిక సూర్య):** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల)

మిగతా 2లో..

## ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం

- సుమారు 5.14 లక్షల మందికి లబ్ధి

**హైదరాబాద్,జనవరి 10(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ నిర్ణయాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు ,

వారి కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఒక ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ కీలక వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసే క్రమంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగులను






ప్రభుత్వం తమ కుటుంబ సభ్యులుగా భావిస్తుందని, అందుకే వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

ఈ భారీ బీమా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో ప్రభుత్వం ఇప్పటికే విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరిపిందని, ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా గత ప్రభుత్వం వదిలివెళ్లిన బకాయిలను సైతం ప్రతి నెలా క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ప్రమాద బీమా పథకమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం చూపుతున్న వేగం ఉద్యోగ వర్గాల్లో హర్షాన్ని కలిగిస్తోంది.

గతంలోనే సింగరేణి,

మిగతా 2లో..

## భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలు

- విచారణకు లోకాయుక్త ఆదేశం

**హైదరాబాద్,జనవరి 10(వార్త వేదిక సూర్య):** భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై విచారణకు లోకాయుక్త ఆదేశించింది. సుమోటోగా కేసు నమోదు చేసి, సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. భూభారతి చట్టాన్ని వాడుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. జనగామ జిల్లా కేంద్రంలో ఒకే రోజు రూ. 8 లక్షల రూపాయల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పక్కదారి పట్టించిన ఘటన బయటకు రావడంతో లోకాయుక్త సుమోటోగా కేసు నమోదు చేసింది. భూ భారతిలో జరిగే కుంభకోణానికి సీసీఎల్ఏ టెక్నికల్ టీమ్




సహకరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, ఐజీ, మీ సేవ కమిషనర్, జనగామ జిల్లా స్టాంపులు రిజిస్ట్రేషన్ల అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గింది, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాం. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్ల కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## వైద్యులు సామాజిక బాధ్యత మరవవద్దు

(మొదటి పేజీ తరువాయి)

అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరు భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు.(తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

(మొదటి పేజీ తరువాయి)

అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కోమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్ల పెంపు పెంచిన విషయం తనకు తెలియదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలియదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్లలో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతి 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా కేటీఆర్‌కు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం విశేషం. తెలంగాణను టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో కేటీఆర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఆహ్వానం అందిందని నిర్వాహకులు ప్రెస్‌నోట్‌లో తెలిపారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో తొలి రోజు జరగబోయే సదస్సులో పాలన, అభివృద్ధి, పబ్లిక్ పాలసీలపై చర్చ జరగనుంది. ఇక రెండో రోజు హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, గ్లోబల్ ఎకానమీ అంశాలపై చర్చ జరగనుంది. రెండో రోజు జరిగే ఈ సమావేశంలోనే కేటీఆర్ ప్రసంగించనున్నారు.

## ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం

(మొదటి పేజీ తరువాయి)

ట్రాన్స్‌కో, జెన్కో, ఎస్పీడీసీఎల్ , ఎన్పీడీసీఎల్ వంటి కీలక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమాను ప్రభుత్వం విజయవంతంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ చొరవతో ఇప్పటికే సింగరేణిలో పనిచేస్తున్న 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, విద్యుత్ సంస్థల్లోని 71,387 మంది ఉద్యోగులకు రక్షణ కవచం లభించింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాల ఉద్యోగులకు కూడా ఈ 1.02 కోట్ల బీమాను వర్తింపజేయడం ద్వారా దేశంలోనే తెలంగాణను ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలుపుతున్నామని భట్టి విక్రమార్క గర్వంగా ప్రకటించారు. ఈ బీమా పథకం ప్రమాదవశాత్తు ఏదైనా అనర్థం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ!

**హైదరాబాద్,జనవరి10(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, తెలంగాణలోని సాధ్యమైనన్ని మున్సిపల్ స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దించుతామని పార్టీ స్పష్టం చేసింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే తన కార్యచరణను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీరమహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పార్టీ పిలుపునిచ్చింది.ఈ ఎన్నికల ద్వారా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన భావజాలాన్ని తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని జనసేన వెల్లడించింది.

# పది సిలబస్ పూర్తి...

- 100% ఉత్తీర్ణతనే లక్ష్యంగా ఉపాధ్యాయుల సమిష్టి కృషితో రివిజన్ స్లిప్ టెస్టులు...
- ఉదయం... సాయంత్రం ప్రత్యేక తరగతులు...
- "పదవ తరగతి ప్రత్యేక తరగతులపై "వార్తావేదిక సూర్య" దినపత్రిక కథనం...



**మోత్కూరు: జనవరి 10 ( వార్త వేదిక సూర్య):** పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100% ఉత్తీర్ణతనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా ఓ ప్రణాళిక బద్ధంగా అన్ని సబ్జెక్టులను డిసెంబర్ 15 వరకు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సందేశంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిలబస్‌ను పూర్తి చేశారు. రివిజన్, స్లిప్ టెస్టులు, సబ్జెక్టుల వారీగా గ్రూపులు చేసి చదివించడం, ఉదయం, సాయంత్రం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్, తెల్లవారుజామున విద్యార్థులందరికీ ఫోన్ చేసి ,చదువు వివరాలు అడిగి తెలుసుకుంటూ అంకుఠ దీక్షతో 100% ఉత్తీర్ణత కోసం, ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ ఉపాధ్యాయులకు సూచనలు చేసి, విద్యార్థులను ప్రోత్సహిస్తూ అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత అయ్యేవిధంగా నిరంతర కృషి చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణలో ఉపాధ్యాయులంతా చదువుల బడి ( గుడి) మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రూపకల్పన చేస్తున్నారు. .

### అన్ని సబ్జెక్టులను రివిజన్ చేస్తూ...... .

పదవ తరగతిలో సిలబస్ లో అన్ని సబ్జెక్టులు పూర్తి చేయడంతో పాటు ఈ పదవ తరగతిలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

### మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులంతా సమిష్టి.కృషి. .

ఇది యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేస్తున్నావ్ ఉపాధ్యాయుల పనితీరును పలువురు అభినందిస్తున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 550 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో 25 మంది ఉపాధ్యాయులు ఉండగా ప్రతి ఉపాధ్యాయులు ఐదు మంది విద్యార్థులు చొప్పున ఉదయం చదివించడం , సాయంత్రం స్టడీ అవర్స్ లో వ్రాఅయించడం ప్రతిరోజు పాఠశాలకు హాజరు అయ్యే విధంగా విద్యార్థులను ఉత్సాహ పర్చడం విద్యార్థుల లక్ష్యాన్ని గోడకు అతికించి గుర్తుచేయడం లాంటి వినోద కార్యక్రమాలు చేస్తున్నారు.

### లిటిల్ టీచర్ - లిటిల్ లీడర్స్..

వందేమాతరం ఫౌండేషన్ వాలీంటర్ సహకారంతో విటిల్ టీచర్, లిటిల్ లీడర్స్ ప్రతిరోజు పరీక్షలు నిర్వహించి , ఫలితాలు ఇచ్చి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. లిటిల్ టీచర్ ద్వారా సబ్జెక్టులలో పూర్తి అవగాహన కలిగి పరీక్షలు వ్రాయడానికి సులభతరం అవుతుందని విద్యార్థులు అంటున్నారు. పదవ తరగతి లో మంచి సౌకర్యాలు కలిగి పదిమంది విద్యార్థులకు ప్రత్యేక స్టడీ మెటీరియల్ అందజేసి రాష్ట్రస్థాయి ర్యాంకుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

### నాలుగు సెషన్‌లుగా విభజన.

పాఠశాల సమయాన్ని సేషన్ లుగా ఒక్కో స్టేషన్‌గా ఒక్కో సబ్జెక్టు కేటాయించి నెల మొత్తానికి టైం టేబుల్ నిర్వహించి , దాని ప్రకారం అత్యధిక మార్పులు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

### ప్రధానోపాధ్యాయులు టెస్ట్ ఫలితాలను సమీక్ష చేస్తూ...

పదవ తరగతి విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో స్లిప్ టెస్టులను పెట్టిన ఫలితాలు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు ప్రైవేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక తరగతులను పర్యవేక్షిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి ఇది ఒక చక్కటి అవకాశం.

### 100% ఉత్తీర్ణత దిశగా కృషి..

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు. పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చిలో జరగనున్న నేపథ్యంలో విద్యార్థులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులందరి సహకారంతో సమిష్టి కృషి చేస్తున్నాం. విద్యార్థులను ఉదయం 5 గంటలకు ఫోన్ చేసి మంచిగా చదువుతున్నారా... సబ్జెక్టులలో విద్యార్థులకు ఏదైనా అనుమానాలకు వేస్తే వాటిని నివృత్తి చేస్తున్నాం. ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యాదాద్రి జిల్లాలో అత్యధిక మార్కులతో ప్రథమ స్థానంలో నిలుపుతాం.



### విద్యార్థుల చదువులపై నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. .

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వందేమాతరం వాలీంటర్ ఆర్. ప్రణతి. విద్యార్థులను చదువులపై ఉదయం 8 ;00 నుంచి 9;00 గంటలకు సాయంత్రం 4;15 నుంచి 5;30 గంటలకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నాం. ఈ స్టడీ అవర్స్ ప్రతి సబ్జెక్ట్ లో విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తున్నాం. ప్రతిరోజు స్లిఫ్ టెస్టులు నిర్వహించి, వాటి ఫలితాలను పర్యవేక్షించడంతో పాటు వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. 100% ఫలితాలే దిశగా నిరంతరం కృషి చేస్తున్నాం.



### విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు విద్యా బోధన భేష్

కొక్కుల ఉష్శ్రీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థినీ. విద్యార్థులకు ప్రతి అంశాన్ని అర్థమయ్యేలా ఉపాధ్యాయులు తమ వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇలా విద్యా బోధన చేయడం ప్రభుత్వ పాఠశాలలో నమ్మకం పెరిగేలా ఉపాధ్యాయుల కృషి అభినందనీయం. ఉపాధ్యాయుల పర్యవేక్షణ తీరు చూస్తే తమ పాఠశాలలో 100% ఫలితాలతో విజయం సాధిస్తాం.



## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

(మొదటి పేజీ తరువాయి)

మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన ÷ర్ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

### సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ

**అహ్మదాబాద్,జనవరి10(వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.

సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార



(క్షప) ఉచ్చరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో



సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

## మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు.

పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు.

భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.






## పద్మశాలి సంఘ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

రాజపేట/వార్త వేధిక సూర్య:

పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ రఘునాథపురం మార్కండేయ పద్మశాలి సంఘం ఆవరణలో ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు మాట్లాడుతు పద్మశాలిలు ఐక్యతతో సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఉన్నత పదవులు చేపట్టాలని, సంఘ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఇటీవల ఎన్నికైన పద్మశాలి గ్రామపంచాయితి వార్డు నంబర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల బాంధవులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గోనారు.

## మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహొత్సవానికి 20,000/- ఆర్థిక సహకారం

**కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి**

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :

మోటకొండూరు మండలం నాంచారిపేట (తుంబాయి) గ్రామస్తులు అందరం కలిసి మల్లికార్జున స్వామి, బ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించడం కొరకు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోనీ నాంచారిపేట మధిరే గ్రామం అయిన తుంబాయి గ్రామంలో





మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల నూతన గుడి నిర్మాణం, త్వరలో కళ్యాణోత్సవ కార్యక్రమం ఉండగా కళ్యాణ మహొత్సవానికి ,గుడి నిర్మాణానికి తుంబాయి గ్రామస్తులకు శశిధర్ రెడ్డి పౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి (20.116)రూపాయల గుడి నిర్మాణ కళ్యాణ మహొత్సవానికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ తరపున విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి డైరెక్టర్ శ్వేతా రెడ్డి తారారెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేసిన బీస కృష్ణంరాజు గౌడ్

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామంలో శనివారం రోజున గ్రామ పంచాయతీ వద్ద



బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బీస కృష్ణంరాజు గౌడ్ గ్రామ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్టు,క్రికెట్ కిట్టు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మామిడాల నర్సమ్మ -మల్లయ్య,ఉపసర్పంచ్ కోల కృష్ణ, ఏ ఏ పి సి చైర్మన్ బీస.భార్గవి,వార్డ్ మెంబెర్ బండి సాయికుమార్,పోలేపల్లి స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

## చాడ యువతకి క్రికెట్ బ్యాట్‌లు అందజేసిన దొంతి నర్సింహులు

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం చాడ గ్రామంలో శనివారం చాడ గ్రామ వాసి దొంతి నర్సింహులు వారి తండ్రి దొంతి ముత్యాలు జ్ఞాపకార్థం



గ్రామ యూత్‌కి రెండు క్రికెట్ బ్యాట్లు అందజేశారు.వారు మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ముదిరాజ్ ,వార్డు సభ్యులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 14న గోద రంగనాథ స్వామి కళ్యాణం

**మోత్కూరు, జనవరి 10 ( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 14న గోద రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణోత్సవానికి పాల్గొనే భక్తులు 1116 రూపాయలు ఆలయ కమిటీకి చెల్లించి పాల్గొనాలని కోరారు.









# మతోన్మాద భావజాల వ్యాప్తి సమాజానికి హానికరం

- ఎదుర్కోవడం కోసం సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక రంగంలో కృషి పెరగాలి
- కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక విద్యార్థి యువజన మహిళా వ్యతిరేక విధానాలు
- బీవీ రాఘవులు, సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు

మోటకొండూరు/వార్త వేధిక సూర్య:

గ్రామాల్లో బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తి రోజు రోజుకు పెరుగుతున్నది దీనిని అణిచివేయడం కోసం గ్రామీణ స్థాయిలో సాంస్కృతిక రంగంలో మన కృషి పెరగాలని సిపిఎం పోలిక్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద భావజాల వ్యాప్తి అడ్డు అదుపు లేకుండా పెరుగుతుందని, కులం పేరుతో మతం పేరుతో మనుషుల మధ్య విషయాన్ని నింపి చీలికలు తీసుకొస్తుందని మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత మతోన్మాద భావాజాలం గ్రామీణ స్థాయిలో పెట్రేగిపోతుందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా గతంలో రైతుల పొట్టగొట్టే నల్ల చట్టాలను తీసుకురావడం, అనేక పోరాటాలు చేసి సాధించుకున్న లేబర్ కోడ్ లను నాలుగు చట్టాలుగా సవరణ చేయడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా పేరు మార్చుతూ చట్టాన్ని పూర్తిగా వ్యవసాయ కూలీలకు దూరం చేయాలని చూస్తుందని అదేవిధంగా విత్తన చట్టాన్ని తీసుకురావడం, విద్యుత్ సవరణ బిల్లును తీసుకురావడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని ఆలోచనలు చేయడం అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకురావాలనే కుట్ర బిజెపి చేస్తుందని బిజెపి విధానాలు రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని గ్రామీణ స్థాయిలో రాష్ట్రాల హక్కులను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుని పరిపాలన సాగిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు సాంస్కృతిక రంగంలో కృషి పెరిగి బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలని వారు పిలుపునిచ్చారు.

వీరితోపాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మతోన్మాద భావజాలాన్ని పెంచుతూ మరొకవైపు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ పరిపాలన సాగిస్తుందని రానున్న కాలంలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో బిజెపి చేస్తున్న రాజకీయాలను సిపిఎం గ్రామీణ స్థాయిలో ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు.సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్, సేవా , మహనీయుల జయంతులు, పండుగల ముసుగులో చాప కింద నీరుల గ్రామాల్లో పాకుతుంది. ప్రజల ఆలోచన మార్చి మతోన్మాద భావజాలాన్ని పెంచుతుంది. ఇది దేశానికి ప్రమాదకరంగా మారుతుంది అని మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని వారు అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరీ, ఎండి పాష, బొడ్డుపల్లి వెంకటేష్, గుండు వెంకటనర్సు, దోడ యాదిరెడ్డి, మద్దేపూరం రాజు, బోలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి , రాచకొండ రాములమ్మ ,ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, గడ్డం వెంకటేష్ , మల్లేపల్లి లలిత, బల్గూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్ మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, ర్యాకల శ్రీశైలం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో

# వైభవోపేతంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువలోనున్న రఘు నాథపురంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం భక్తుల పాలిట కొంగు బంగారం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 26వ,రోజు శనివారం పర్వదినాన్ని పునస్కరించుకొని ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాస చార్యులు ప్రభాత వేళ తిరుప్పావై సేవా కాలం శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రత పర్వశీ మార్గాలి పశురాల పఠనం శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు అమ్మవారికి తిరుప్పావై సేవా కాలం కార్యక్రమం



మహిళల మంగళ హారతులతో భక్తుల గోవింద నామస్మరణతో హరే రామ సంకీర్తన భజనలతో పాశురాల పఠనం చేస్తూ శ్రీ స్వామివారికి అమ్మవార్లకు మంగళ హారతులతో మంగళ నీరాజనాలు పాడుతూ తులసి దళాలను సమర్పణ చేశారు ధనుర్మాస వైభవాన్ని తిరుప్పావై 26 వ,పాశుర తాత్పర్యాన్ని వివరిస్తూ ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం అంటూ అమ్మవారిని కీర్తిస్తూ 26వ, పాశుర విశిష్టతను భక్తులకు తెలియజేశారు. అనంతరం భక్తుల గోత్ర నామాలతో అర్చనలు శ్రీ స్వామివారికి అమ్మవార్లకు విజ్ఞాపన చేస్తూ భక్తుల కోరికలు సంకల్పాలు నెరవేరాలని విన్నవించారు అనంతరం నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి అమ్మవారి సేవలో తరించారు అనంతరం ఆల అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ రేపు ఆదివారం తిరుప్పావై 27 వ,విశేష పాశురం సందర్భంగా ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వారిని ఆలయంలో ప్రత్యేక వేదికపై శేష వాహనంపై వేంచేపు చేసి శ్రీ స్వామివారి ప్రత్యేక వేదిక ముందు శ్రీ స్వామి వారి తిరునామం అలంకరణ తో 108 గంగాలలో కూడారై ప్రసాదం నివేదన సమర్పణ అష్టోత్తర పూజ అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అనంతరం భక్తులకు కుడారై ప్రసాదంతో పాటు మరో నాలుగు ప్రసాదాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వితరణ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గోదా రంగనాథ స్వామి వారి అనుగ్రహంకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# రాయికుంటపల్లిలో నూతన రేషన్ షాపు ప్రారంభం

**ప్రారంభించిన మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్**

**వార్డు ప్రజల అవసరాలు తీర్చడం నా బాధ్యత వార్డు సభ్యులు జూకంటి మదు**

మోటకొండూరు/వార్త వేధిక సూర్య:

ఓటు వేసి గెలిపించిన నా వార్డు ప్రజల కనీస అవసరాలు తీర్చడం నా బాధ్యత అని మోటకొండూరు గ్రామపంచాయతీ (రాయికుంటపల్లి) 12 వార్డు సభ్యులు జూకంటి మదు అన్నారు.తమ వార్డు ప్రజలు గత కొన్నీ ఏండ్లుగా రేషన్ బియ్యం కోసం ప్రతి సారి మోటకొండూరు కి వెళ్లి తెచ్చుకుంటూ ఛాల ఇబ్బంది పడుతున్నారని వారి సమస్య తీర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల



ఐలయ్య సహాకారంతో మోటకొండూరు మదిరే గ్రామం అయిన రాయికుంటపల్లి 12 వ వార్డులో నూతన రేషన్ శాప్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మంజూరైన నూతన రేషన్ శాప్ నీ శనివారం రోజు మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు రేషన్ శాప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేడు నెరవేర్చుమని అన్నారు.ఇంకా హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చుకుంటు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.12 వ వార్డు ప్రజల ఎన్నో ఏండ్ల కల నెరవేర్చినందుకు ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య కి,సహకరించిన సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ కి వార్డు సభ్యులు జూకంటి మదు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమం జయప్రదం చేయండి

మోటకొండూరు/వార్త వేధిక సూర్య:

యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్రంలోని నూతన సర్పంచులు ఉపసర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం ఈనెల.21 హైదరాబాద్ శిల్పారామంలో షెడ్యూల కులాల అభివృద్ధి గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మరియు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ధన సూరి సీతక్కచేతుల మీదుగా . రాష్ట్రంలోని నూతనంగా ఎన్నికైన మాదిగ సర్పంచులు మరియు ఉపసర్పంచ్ లకు సన్మన కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ మోటకొండూరు మండలంలోని అమ్మనబోల్




సర్పంచ్ మామిడాల నర్సమ్మ ని మాటూరు ఉప సర్పంచ్ బైరపాక రాములు, బైరపాక . పరశురాములు, మోటకొండూర్ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ ,వార్డు సభ్యులు బొట్ల మహేష్ ,వంగపెల్లి సౌందర్య ఇక్కుర్తి సర్పంచ్ కందుల చిరంజీవి , కలిసి ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ ,రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సంగీ స్వామి ,మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై అస్పల మల్లేష్‌కి ఘనంగా వీడ్కోలు

- ఎ ఎస్సై నుండి ఎస్సై గా పదోన్నతి
- మల్కాజ్‌గిరి కమిషనరేట్ లో పోస్టింగ్
- బదిలీపై వెళ్తున్న మల్లేష్‌కి ఎస్సై డి.అశోక్ ఆధ్వర్యంలో సన్మానం, ఘనంగా వీడ్కోలు
- పాల్గొన్న పోలీసు సిబ్బంది వెంకటేష్, జలీల్, యాదగిరి, సంతోష్ రెడ్డి
- ఎస్సైగా పదోన్నతి నా బాధ్యత మరింత పెంచింది - అస్పల మల్లేష్

మోటకొండూరు/వార్త వేధిక సూర్య:

ఎఎస్సై నుండి ఎస్సైగా ప్రమోషన్ పొందిన మల్లేష్‌నీ మోటకొండూరు పోలీసులు ఎస్సై డి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పోలీసు స్టేషన్ లో ఏ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న అస్పల మల్లేష్ కి ఇటీవలి ఎస్సైగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయనకు మల్కాజ్ గిరి కమిషనరేట్‌లో పోస్టింగ్ లభించింది.దీంతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మోటకొండూరు పోలీసు స్టేషన్ నుండి ఎస్సైగా బదిలీపై వెళు _న్నారు ఈ సందర్భంలో మోట కొండూరు ఎస్సై డి అశోక్




ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆయన్ని ఘనంగా సన్మానించి శు భాకంక్షలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంధర్భంగా ఎస్సై అస్పల మల్లేష్ మాట్లాడుతూ ఎస్సై గా ప్రమోషన్ రావడం ఛాల సంతోషంగా ఉందని అన్నారు. దీంతో నా బాధ్యత మరింత పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటేష్, జలీల్, యాదగిరి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో రిలే నిరాహార దీక్షలో వలిగొండ ఉద్యమకారులు

**వలిగొండ: జనవరి 10 (వార్తా వేదిక సూర్య):**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే



నిరాహార దీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీని వాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, సుంకి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# మోత్కూరును సుందరీకరణ చేయడమే తన ముందున్న లక్ష్యం..

**- ఎమ్మెల్యే సామేల్**



మోత్కూరు: జనవరి 10 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీనిలో అన్ని ప్రాంతాలలో సి.సి.రోడ్డుగా మార్చి సుందరీ కరణగా చేయడమే తన ముందున్న లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారంనాడు స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవితబిబి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో. మోత్కూరు పట్టణంలో రోడ్లు అధ్వానంగా ఉండేదని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలి ఏడాదిలోని సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని చెప్పారు అభివృద్ధి దిశలో భాగంగా జామచెట్లబావి లో బి. టి రోడ్డును ఇటీవల శంకుస్థాపన చేశామని, మరో నెల రోజుల్లో ఈ రోడ్డు పూర్తికానున్నదని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా, పద్మశాలి, డ్రైవర్ కాలనీలతో పాటు ధర్మాపురం, బుజిలాపురం దేవాలయం చుట్టూ 500 మీటర్ల వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంతంలో సి.సి. రోడ్డు నిర్మాణాలను త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. మోత్కూరులో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని ,చెరువు కట్ట వద్ద ఉన్న పోతన కళాభవనం స్థలంలో వ్యాపారాలు చేసుకోవడానికి ఇరిగేషన్ అధికారుల ద్వారా దుకాణాల సదుపాయం (షటర్లు ) వేసి మున్సిపల్ కు ఆదాయం వచ్చే విధంగా కృషి చేస్తానని, ఇదే స్థలం లో మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి శ్రీకాంత్ చౌరస్తా వరకు డ్రైనేజీ సమస్యను క్లియర్ చేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలోని 165 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, వాటికి లబ్ధిదారుల ఖాతాలకు 8 కోట్ల 25 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, మరో 29 ఇండ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజల దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో పౌర శాఖ మంత్రి నియోజకవర్గమైన హుజూర్ నగర్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని, గత జులై 14న రాష్ట్ర వ్యాప్తంగా పేదలందరికీ రేషన్ కార్డులు అందించే కార్యక్ర మాన్ని తిరుమల గిరిలో అట్టహాసంగా ముఖ్యమంత్రి ప్రారంభించి నట్లు పేర్కొన్నారు. తాము ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని గత పాలకులు ఇసుక మాఫియా, ప్రతి పనిలో దోపిడీ చేశారన్నారు. మోత్కూరు పట్టణంలోని 645 ఇండ్ల నిర్మా ణలపై బ్లాక్ లిస్ట్‌లో పెట్టారని తన దృష్టికి వచ్చిందని ,ఈ విష యాన్ని విలేకరుల సమావేశంలోనే జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు తన చరవాణి ద్వారా మాట్లాడుతూ ...

ఈ నిర్మాణాలకు అన్యాయం జరగకుండా యధావిధిగా కొనసాగించాలని కోరగా కలెక్టర్ 4,5 రోజులల్లో సమస్య పరిష్కారం అవుతుందని అక్కడి ప్రజలు ఏలాంటి ఆందోళన గురికావద్దని చెప్పినట్లు సామేల్ వివరించారు. గత పాలకులు కమీషన్ల కోసమే పనులు చేశారని అందులో భాగంగానే మినీ ట్యాంక్ బండ్ వద్ద చెరువుకట్ట కృంగి పోయిందని, ఈ బి. టి.రోడ్డు కృంగి పోవడానికి వారి వైఫల్యమేనని పేర్కొన్నారు. ఈ రోడ్డుపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడానని త్వరలో కోటి రూపాయలు మంజూరు కానున్నదని అన్నారు. గతంలో పాలకులు ప్రమోషన్ల ద్వారా ప్రవేశపెట్టిన నాలుగు కోట్ల రూపాయలు మున్సిపల్ లో వివిధ పనులకు కేవలం వారి కమీషన్లను దండుకోవడానికి మాత్రమే పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ళుగా మూతపడిన విశ్రాంతి భవనాన్ని తన హాయంలోనే రీ ఓపెన్ చేశానని, ఈ భవనానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో, 30 పడకల ఆసుపత్రి త్వరలో ముమ్మాటికి ఏర్పాటు కానున్నదని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని తన హయంలోనే వీటిని నేరవేరుస్తానని అన్నారు. అదేవిధంగా అగ్నిమాపక కేంద్రానికి 50 లక్షలతో సొంత భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. సి. ఎం. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మోత్కూరు మున్సిపాలిటీ కి ఇప్పటికే 40 కోట్లు తిరుమలగిరి మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో గెలిపించాలని కోరారు. రాజన్న గూడెం, ఇందిరానగర్, అభివృద్ధి కాలనీలను పరుస్తానని గాంధీనగర్ లో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, ప్రహరి గోడ నిర్మించడంతోపాటు ఫంక్షన్ హాల్ ను ఏర్పాటుకు కృషి చేస్తాన న్నారు. కాశవారి గూడెం నుంచి వలిగొండ రోడ్డుకు కలపాలని నిర్ణయం తీసుకున్నామని, త్వరలో ఆ రోడ్డును కూడా ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. బునాదిగాని కాల్వ దాదాపు పూర్తిగా పూర్తి కావొచ్చిందని , ఈ కాల్వ నుండి వెళ్లే రైతుల భుకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం అందించనున్నట్లు చెప్పారు. అడ్డగూడూరు మండలం డి.రేపాక లో 185 ఎకరాల భూమిలో ఇండస్ట్రీ ఏర్పాటు కానున్నదని, అది ఏర్పడినట్లయితే అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఇంటిగ్రేడర్ స్కూల్ 900 కోట్లతో పనులు ప్రారంభమైయ్యాయని, అక్కడే ప్రభుత్వ జూనియర్ కళాశాల కు స్వంత భవనానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలో ప్రారం భించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్, స్థానిక నాయకులు పోలినేని స్వామి రాయుడు, పల్లెర్ల వెంకన్న గుప్తా తదితరులు పాల్గొన్నారు.






## డోన్ బోస్కో హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

రామన్నపేట, జనవరి 10 (వార్తా వేదిక సూర్య): రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ పిజివి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండుగ విశేషాలను తెలియజేస్తూ భోగి మంటలు వేశారు. పేరెంట్స్, విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు కైట్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. సాంప్రదాయానికి ప్రతీకగా



వేసిన ముగ్గులు అందరి మనసు ఆకట్టుకున్నాయి. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి పి జనార్దన్ రావు, పేరెంట్స్ కే సంజన, కే స్రవంతి, స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్, నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్ ,హీన, విజయలక్ష్మి, హిరన్మయి, మత్స్యగిరి, సుజాత, శ్రీకాంత్ ,జోజప్ప, సునీత, వెంకట్ కాంబ్లే, మహాలక్ష్మి, సుమ ,జువేరియా, మాధవి, విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని ,రేష్మ , వెంకన్న, లింగస్వామి, శ్రీరామ్, నర్సయ్య,లక్ష్మీ , సబిత , అండాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

**రిలే నిరాహార దీక్షలో వంటావార్పులతో నిరసన**

**మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్**







భూదాన్ పోచంపల్లి జనవరి 10 (వార్తా వేదిక సూర్య): కార్మికుల హక్కుల సాధన, చేనేత సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకతీతంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు . యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి లో చేనేత రుణమాఫీ చేనేత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి చేనేత సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష లు శనివారం మూడో రోజు చేరాయి. దీక్షలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి చేనేత కార్మికులు పెద్ద స్ఫూర్తినిచ్చారని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేసిన వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, మంత్రి పదవిని, ఆస్తిని సొంత ఇంటిని త్యాగం చేశారని గుర్తు చేశారు. చేనేత కళాకారులు పారిశ్రామికవేత్తలు ఎదగాలని, కులవృత్తులు కుటీర పరిశ్రమలుగా కావాలన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలు, సంక్షేమం, కోసం యాచించడం కాదు శాసించడం కావాలని అన్నారు. చేనేత రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.33 కోట్లు ప్రకటించి నేటికీ అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. చేనేత రుణమాఫీ, చేనేత భరోసా, త్రిఫ్ట్ స్కీం పథకాలు సక్రమంగా అమలు కావడంలేదని, 12 సంవత్సరాలు గడిచిన చేనేత సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించడం లేదని, సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని, రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయకపోతే ఇందిరా పార్కు వద్ద రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. చేనేత వర్గాలకు భరోసాని ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వము కాలయాపన చేస్తుందని, రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి మెడలు వంచేలా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్, జిల్లా చేనేత సెల్ అధ్యక్షుడు గంజి బసవలింగం, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉటుకూరి అశోక్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు స పడమటి జగన్మోహన్ రెడ్డి , సు రుకంటి రంగారెడ్డి, ఏలే చంద్రశేఖర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్ , రాష్ట్ర నాయకుడు ఏలే బిక్షపతి కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు భారత భూషణ్, నాయకులు భోగ రాములు, మంగళపల్లి శ్రీహరి, భారత బాలరాజు, జోగు శ్రీనివాస్ , ఏలే శ్రీను , భోగ రాములు, రుద్ర నరసింహ, పొడుగు బాలరత్నం, ఎల్లె షా, తుమ్మ లక్ష్మీనారాయణ ,వనం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోయగూర మల్లయ్య గౌడ్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట: జనవరి 10 (వార్తా వేదిక సూర్య) రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కోయగూర మల్లయ్య గౌడ్ మరణించగా వారి యొక్క దశదినకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై మల్లయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం పల్లివాడ గ్రామాల సర్పంచులు పులిపలుపుల వీరస్వామి, కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, ఉప సర్పంచ్ నీల నరసింహ, మాజీ ఉపసర్పంచులు గండికోట



ఆంజనేయులు, బత్తిని మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోయగూరి వెంకటేశం, వార్డు మెంబర్లు మారగోని రమేష్, కోయగూరి గణేష్, బజ్జూరి నరసింహ, నాలిక నరసింహ, బద్దం గోపాల్ ,పొట్ట రవి, నాయకులు సోమనబోయిన రవి, నాగరాజు, శ్రీను, దుర్గయ్య, ప్రశాంత్ ,ఆంజనేయులు, చంద్రమౌళి, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేద పాఠశాలతో విద్యార్థులు వేద విజ్ఞానంతో పాటు
# కంప్యూటర్ విద్య, ఇంగ్లీష్ బోధన నేర్చుకోవడం ఆదర్శనీయం

**చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ ఎస్పి స్నేహ మెహర**





మొయినాబాద్ మున్సిపాలిటీ జనవరి 10 (వార్తా వేదిక సూర్య): శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు రెవెన్యూ పరిధిలో గల జేబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో గాయత్రీ వేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాయత్రీ సంస్కృతిక వేద విద్యాలయం సేవా సధన్ విద్యా కార్యాలయాన్ని చైర్మన్ పురుషోత్తం లాలా ఆధ్వర్యంలో వేధపాఠశాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధులుగా ఎంపికొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ ఎస్పి స్నేహ మెహరాలు పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంభించి వేధ పాఠశాలలో చేరిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. వేధ పాఠశాలలో చదివే విద్యార్థులకు వేధాలు వల్లించడంతో పాటు వేధాల విజ్ఞాన విధానం పెంపొందుతుందని అందులో భక్తిభావన కలిగి ఉంటుందని, క్రమ శిక్షణతో కూడిన వేధ విద్యా అని సూచించారు. వేధం బుద్ధితో కూడిన విజ్ఞానం అని అన్నారు. వేధ పాఠశాలలో కేవలం విద్యా విజ్ఞానమే కాకుండా ఆరోగ్యానికి సంబంధించిన వ్యాయామ కార్యక్రమాలతో పాటు క్రమ శిక్షణ నేర్పించడం జరుగుతుందన్నారు. వేధ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తున్న చైర్మన్ పురుషోత్తం లాలా, కమిటి సభ్యులను అభినందించారు. గాయత్రీ మాత దేవాలయ ఆవరణలో వేధ పాఠశాల ప్రారంభం ఎంతో నగర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందని వేధ పాఠశాల చైర్మన్ పురుషోత్తం లాలా అన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పాటు విజ్ఞానవంతులుగా తీర్చిదిదడమే తన లక్ష్యమన్నారు. అనంతరం చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వరెడ్డి మాట్లాడుతూ స్వామినాథ్ దేవాలయాలన్ని కూల్చివేసి వెయ్యి వంద సంవత్సరాలు గడించిందని స్వామినాథ్ దేవాలయాన్ని ప్రస్తుతం నరేంద్రమోడీ ఈ రోజు శనివారం పూజలు నిర్వహించి దేవాలయ నిర్మాణానికి వేధపండితులతో పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వేధ పాఠశాలలో ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వేధపాఠశాల చైర్మన్ పురుషోత్తం లాలా, కమిటీ సభ్యులు సురేందర్సింగ్ చౌదరి, పండిత్ రితేష్ శర్మ, ప్రదీప్తిరెడ్డి, హరిగోవింద్ ప్రసాద్, సంజయ్ అగర్వాల్, ఆశిష్ శర్మ, అక్షయ్ శర్మ, కమిటీ సభ్యులతో పాటు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎన్. రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, కంజర్ల ప్రకాష్, జిల్లా నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, మోర నర్సింహ్మరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు ఎలిగని వెంకటేష్ గౌడ్, మాణిక్యం, అంజన్ కుమార్ గౌడ్ ,మంచిరేవుల శ్రీరాములు , రత్నం చంద్రశేఖర్ రెడ్డి, అత్తపురం శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

మోత్కూరు: జనవరి 10 ( వార్తా వేదిక సూర్య): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మి నర్సింహ్మా రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్‌లు అన్నారు. ఇటీవల అనారోగ్యా నికి గురై ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తులు చేసిన మోత్కూరు మున్సిపల్ పరిధి లోకి చెందిన కూరెళ్ల పెంటయ్య (



గాంధీనగర్ ) 40,500 ఎల్దండ కృష్ణారెడ్డి (రాజన్న గూడెం) 60,0000 మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి ( బుజిలాపురం) 58,500 ముఖ్యమంత్రి సహాయనిధి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ చెక్కులను శుక్రవారం నాడు బాధితులకు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, రామచంద్రు “ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రూరల్ నర్సింహ్మా కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, స్థానిక నాయకులు పోలినేని స్వామి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



భువనగిరి/వార్త వేదిక సూర్య: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలో గల రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంగవల్లిక, అంత్యాక్షరి, క్విజ్ పోటీలతో పాటు భోగి మంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ ఏ ప్రభాకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత ఏవో శ్రీమతి సునీత, డాక్టర్ మోహిని, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, ప్రియాంక, అమర్నాథ్, నాగరాజు, శైలజ, శ్వేతా, అమూల్య, పారిజాత, అహమ్మద్, మహేష్, ఉమ, రవీందర్, కృష్ణా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు..

మోత్కూరు; జనవరి 10 (వార్త వేదిక సూర్య): మోత్కూరు. మున్సిపల్ కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలదారులు శనివారం నాడు శబరికి బయలుదేరి వెళ్లారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పడి పూజ చేసి ఇరుముడులు కట్టుకొని శబరికి బయలుదేరి వెళ్లారు. పూజా కార్యక్రమాలు గురుస్వాములు మోత్కూర్ ప్రదీప్ శర్మ, ఎం.మధు సూదన్ రెడ్డిలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్వాములు హర్షవర్ధన్ రెడ్డి, నర్సింహ్మా, లక్ష్మణ్, కనక రత్నం, హర్ష వర్ధన్, రాము, తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ప్రారంభమైన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

### చిలుకూరు భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుకుందాం

### ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్

**మొయినాబాద్ మున్సిపాలిటీ జనవరి 10 (వార్త వేదిక సూర్య):** చిలుకూరు శ్రీ బ్రహ్మారాంభ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో భక్తుల మధ్య ఘనంగా జరుపుకుందామని ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్ అన్నారు. మొదటి రోజు శనివారం చిలుకూరు బ్రహ్మారాంభ మల్లికార్జున దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మారాంభ మల్లికార్జున స్వామి ముఖ్య ఘట్టాలైన కళ్యాణ మహోత్సవం, అభిషేకాలతో పాటు అగ్నిగుండాలు తొక్కులాట, శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలతో ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రారంభమైన గంగ స్థానం కార్యక్రమం స్వామి వారి పుణ్య కార్యక్రమం అని తెలిపారు. ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పూజల్లో దేవాలయ కమటీ ఉపాధ్యక్షులు సుభాష్ గౌడ్, భక్తులు నరేందర్, రమేష్, దర్గా ప్రభువు,సంగేరి నాగేష్, ఇసంపల్లి కృష్ణ గౌడ్ వేద పండితులో తదితరులు పాల్గొన్నారు.

## అంగడిబజార్‌లో రోడ్డు పనులను పరిశీలించిన సామేల్

**మోత్కూరు; జనవరి 10 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో అంగడి బజార్ లో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం నాడు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలించారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను




ఆదేశించారు. మెయిన్ రోడ్డులో డ్రైనేజీ మాదిరిగానే అంగడి బజార్ లో సైతం పకడ్బందీగా డ్రైనేజీ నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ,జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాజీ మండల అధ్యక్షులు మెంట నగేష్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు. కూరెళ్ళ శ్రీరాములు సామాజిక సేవ నాయకులు పల్లెర్ల వెంకన్న గుప్తా, స్థానిక నాయకులు స్థానిక పులిపల్పుల లెనిన్ , పల్లపు సమ్మయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్షర హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**దంతాలపల్లి, జనవరి:10(వార్త వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లిఅబశ్రీశ్రీలోని అక్షర హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల వేషాధారణ ప్రదర్శనలో యజ్ఞశ్రీ (2వ తరగతి), నక్షత్ర (యూకేజి), మన్విత్ గౌడ్ (1వ తరగతి) హరిదాసులు ప్రేక్షకులను ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో బాలికలకు ముగ్గుల పోటీ, బాలురకు



గాలిపటాల పోటీలు నిర్వహించారు. పాఠశాల అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. పిల్లలు అందరూ సాంప్రదాయ పోషకాల్లో అందంగా



కనిపించారు.పాఠశాల ప్రిన్సిపల్ & కరస్పాండెంట్ సింగారపు యాకయ్య విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాల విలువలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపల్ తిరునగరి శ్రీధర్, కోఆర్డినేటర్ సింగారపు భవాని,ఉపాధ్యని, ఉపాధ్యయులు విద్యార్థిని, విద్యార్థులు సంతోషంగా పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆత్మకూరు (ఎం), జనవరి 10 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా త్మకూరు (ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, బీర్ల ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, సర్పంచులు సోలిపురం ఎల్లా రెడ్డి,పన్నాల సత్తి రెడ్డి, చిన్నం బీరప్ప, ఇంద్రాల అంజయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచుల చైతన్య సదస్సు కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ నాయక్

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**

రంగారెడ్డి జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు కార్యక్రమంలో మహేశ్వరం మండలం గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ




గతంలో సర్పంచికి పోటీ చేసి 11 ఓట్లతో ఓడిపోయిన మళ్లీ రెండోసారి మా గ్రామం నుండి పోటీ చేయగా 144 ఓట్ల మెజార్టీతో గెలుపొందాను మా గ్రామ ప్రజలు నన్ను గుర్తించి ఓటు వేసి గెలిపించుకున్నారు మా గ్రామంలో సిసి రోడ్ అండర్ డ్రైనేజ్ వీధిలైట్లు సమస్య తొందరగా తీరుస్తానని గంగారం గ్రామపంచాయతీ ని ఆదర్శ గ్రామపంచాయతీ తీర్చిదిద్దుతానని సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు.

## రోడ్డు సమస్య గురించి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి కలిసిన సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**

**మహేశ్వరం తుమ్మలూరు:** మహేశ్వరం మండల కేంద్రం నుంచి తుమ్మలూరు గేట్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై మూడు సంవత్సరాలు గడిచినా తుమ్మలూరు గ్రామం నుండి తుమ్మలూరు గేటుకు వెళ్లే మార్గంలో ఆఫ్ కిలోమీటర్ రోడ్డు పనులు నిలిపివేయడంతో ప్రజలకు నిత్యం రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారింది వర్షం పడితే చాలామంది వాహనదారులు టూ వీలర్ బండి స్కిట్ అయి కిందపడడం జరుగుతుంది.

వర్షాకాలం వస్తే ముందుగా గుర్తుకొచ్చేది టూవీలర్ వాహన దారులకు తుమ్మలూరు మాత్రమే ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని,ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో నూతన గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ తెలంగాణ రోడ్డుడెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి కి కలవడం జరిగింది సర్పంచ్ అండాలు కృష్ణ



మాట్లాడుతూ అసంపూర్ణంగా ఉన్న ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయిందని, వాహనాల రాకపోకల సమయంలో తీవ్ర దుమ్ము వల్ల ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భద్రత దృష్ట్యా తుమ్మలూరు రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని సర్పంచ్ కోరారు.గ్రామ ప్రజల సమస్యను అర్థం చేసుకున్న చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సంక్రాంతి పండగ అనంతరం పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.గ్రామ సర్పంచ్ గా గెలిచిన రోజు నుంచే వివిధ అభివృద్ధి చేపడుతూ, ఇప్పుడు జటిలమైన రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువులపై అరాచాకలపై మోత్కూరులో భాజపా ర్యాలీ

**మోత్కూరు, జనవరి 10 ( వార్తా వేదిక సూర్య):** బంగ్లాదేశ్‌లో తరచుగా జరిగే హత్యాకాండ నిరసిస్తూ శనివారం నాడు భాజపా ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి శ్రీకాంతాచారి వరకు నినా దాలు ఇస్తూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ఇస్లాం ముసుగులో ప్రతిరోజు హిందువులపై అమానవీయ మారణకాండను కొనసాగిస్తున్నారని, అన్నారు. హిందువులపై అత్యాచారాలు దోపిడీలు కొనసాగిస్తూ ఇస్లాం మతోన్మాదులను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి కల్పించుకొని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి గట్టి సమా ధానం చెప్పాలన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్చార్జి పోచం సోమయ్య బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల జిల్లా నాయకులు కొనతం నాగార్జున గౌర శ్రీనివాస్ స్థానిక నాయకులు అన్నేపు సత్య నారాయణ తీగల శ్రీధర్ గౌడ్ సజ్జనము మనోహర్ మొగుళ్లపల్లి




సోమయ్య వారాల యాదగిరి ముత్తినేని తిరుమలేష్ నల్ల మాసిరెడ్డి మోత్కూరు బ్రహ్మచారి వనం రేణుక మధు సోమేశ్వరి బద్దము మహేందర్ రెడ్డి అరిగే లక్ష్మణ్ బీసు మధు మహేశ్వరం నాగరాజు పోచం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాధన ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### - విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 10 వార్తా వేదిక సూర్య**

భువనగిరి పట్టణంలోని సాధన ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా విద్యార్థులు,



ఉపాధ్యాయులు రంగురంగుల ముగ్గులు వేసి అబ్బురపరిచారు. బొమ్మల కొలువులు, భోగి మంటలు, గాలిపటాల సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు మునిగితేలారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యత విశిష్టతను వివరించారు. ప్రిన్సిపల్ జిట్టా సంగీత, ఉపాధ్యాయులు ఎం వెంకటరెడ్డి, పి రవి, ఏ స్వప్న, సిహెచ్ భవాని, సల్మా, లలిత తదిత ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ఆటపాటల లో పాలుపంచుకొని ఉత్సాహపరిచారు. పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాలు తమను ఎంతగానో ఆనందపరిచాయని విద్యార్థులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

### ... విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ

సాధన హైస్కూల్లో స్వపరి పాలన దినోత్సవం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు జిల్లా ఉన్నతాధికారుల, ఉపాధ్యాయుల పాత్రలను గంభీరంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వివిధ సబ్జెక్టుల టీచర్ల పాత్రలలో లీనమై ప్రతిభను చాటుకున్నారు. ఎమ్మెల్యే



పాత్రను మనీ, కలెక్టర్ పాత్రను. వర్షిని, డీఈవోగా రాకేష్, డిప్యూటీ డి ఓ గా వర్షిత, ఎంఈఓ చేతన్ సత్య, కరస్పాండెంట్ గా సహస్ర, ప్రిన్సిపల్ పాత్రలను సృజనలు పోషించి ప్రశంసలు అందుకున్నారు. కరస్పాండెంట్ ధనాపరెడ్డి, ప్రిన్సిపల్ సంగీత, ఉపాధ్యాయులు పాత్రలను పోషించిన విద్యార్థులను అభినందించారు.







## ఘనంగా జీనియస్ పాఠశాల వార్షికోత్సవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 10 వార్త వేదిక సూర్య**

మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ అన్నారు శనివారం స్థానిక జీనియస్ పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవర్చుకొని చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు విద్యార్థులు తమ వంతు బాధ్యతగా సమాజ మరియు దేశ సేవ కార్యక్రమాల్లో కూడా పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్స్ తోట శ్రీధర్ కంటం నాగేందర్ ఏ మణిపాల్ రెడ్డి ఎస్ రాజిరెడ్డి ఎన్ సత్యనారాయణ డైరెక్టర్లతోకలిపి జ్యోతి ప్రజ్వల చేసి అనంతరం ప్రార్థన గీతం ఆలపించారు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అదే విధంగా కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్లుగా సాఫ్ట్వేర్ రంగంలో మరియు వివిధ రంగాలలో రాణిస్తున్న వారికి పాఠశాల యాజమాన్యం జ్ఞాపికలు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి స్వర్ణలత వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ ఏవో జి రవి మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.








## కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజను కలిసిన యువకులు

**సికింద్రాబాద్ జనవరి 10(వార్త వేదిక సూర్య):**
కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజను వారి నివాసంలో శనివారం యువకులు మేకల మహేష్, తెలుగు శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలవాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి, భోగి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శరణుగోషలతో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**మైలర్ దేవ్ పల్లి జనవరి 10 ( వార్త వేదిక సూర్య)**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 41 రోజుల మండల దీక్షను భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకున్న అయ్యప్ప



స్వాములు శరణుగోషలు పలుకుతూ శబరిమల యాత్రకు బయలుదేరారు. నాయిని వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో మాలధారణ చేసి, నియమ నిబంధనలను కట్టుదిట్టంగా పాటిస్తూ మండల దీక్షను పూర్తిచేసుకున్న రవి చారి, కిరణ్ చారి, గణేష్ స్వామి, నవీన్, విజయ్, భరత్, శివ, మోహన్, సురేష్ స్వాములు అయ్యప్ప స్వామి దీక్షను సంపూర్ణంగా నిర్వహించారు. ఉప్పర్‌పల్లి అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు తీర్థం పంతులు గారి కరకమలములచే ఇరుముడులు కట్టించుకున్న అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొక్క అనంత రెడ్డి, సాయి యాదవ్‌తో పాటు గ్రామస్థులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**సికింద్రాబాద్ జనవరి 10(వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ముస్తాయిద్పురా (గెజిటెడ్) నందు ఘనంగా సంక్రాంతి సంబరాలను ముందస్తుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.






పతంగులు ఎగురవేసి ఆనందంగా గడపడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జె.సునీత గారు మాట్లాడుతూ పండగ జాగ్రత్తలు తీసుకొని జరుపుకోవాలని, పతంగులు ఎగురవేసేటప్పుడు బిల్డింగ్ మీదికి ఎక్కినప్పుడు, కరెంట్ వైర్లకు తగలకుండా జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ మనోహర్, రవి,కృష్ణయ్య, నగేష్,శంకర్, వెంకటేశ్వరరావు, ప్రకాష్,నీరజ్, హరిలీల, హిమబిందు, రత్నకుమారి, మాధవీలత, సమీన, జీనత్, నీరదామృతం, కెరోల్,భార్గవి విద్యార్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు.

## హైదరాబాద్ వద్దు - సైబరాబాద్ ముద్దు

### రాజేంద్రనగర్‌లో అఖిలపక్ష నేతల గర్జన

**మైలర్ దేవ్ పల్లి జనవరి 10 ( వార్త వేదిక సూర్య):**
సైబరాబాద్ ప్రాంతాన్ని హైదరాబాద్‌లో విలీనం చేయాలన్న ప్రతిపాదనను నిరసిస్తూ రాజేంద్రనగర్ అఖిలపక్ష నాయకులు గళమెత్తారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్, డైరీఫారమ్ చౌరస్తాలోని ఐ.బి ఫంక్షన్ హాల్‌లో "అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం" నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు "హైదరాబాద్ వద్దు.. సైబరాబాద్ ముద్దు" అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. సైబరాబాద్‌ను హైదరాబాద్‌లో విలీనం చేయడం వల్ల స్థానిక అస్తిత్వం దెబ్బ తినడమే కాకుండా, సామాన్యులపై పన్నుల భారం పడే అవకాశం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాన్ని అఖిలపక్ష



నేతలు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తన పద్ధతిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, రాజేంద్రనగర్ గడ్డపై నుంచే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

## మన ఊరి న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణలో సబితా ఇంద్రారెడ్డి

### - ప్రజాస్వామ్యానికి మీడియా పాత్ర అపారం

**మైలర్ దేవ్ పల్లి జనవరి 10 ( వార్త వేదిక సూర్య):**
బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 'మన ఊరి న్యూస్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, నిజాయితీ, న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ 'మన ఊరి న్యూస్ దినపత్రిక అద్భుతమైన సర్క్యులేషన్‌తో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు, సమాజాభివృద్ధికి వార్తాపత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన, పీడిత వర్గాల సమస్యల పరిష్కారానికి మీడియా నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా సమాచారంతో పాటు విశ్లేషణాత్మక కథనాల ద్వారా సమాజాన్ని సమృద్ధిగా తీర్చిదిద్దేందుకు 'మన ఊరి న్యూస్ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ' న ఊరి న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్, ఎడిటర్ లక్ష్మణ్ మాట్లాడుతూ పత్రిక దృక్పథం, భవిష్యత్ లక్ష్యాలను వివరించారు. ప్రారంభ సంవత్సరంలోనే ఐదు లక్షల డిజిటల్ సర్క్యులేషన్ సాధించినట్లు తెలిపారు. అతి త్వరలోనే



ఒక మిలియన్ డిజిటల్ మైలురాయి చేరుకునే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, పాఠకులు, శ్రేయోభిలాషుల సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అక్కం రాఘవేందర్ యాదవ్, మంచెర్ల చిరంజీవి, మైస్ రెడ్డి, గాజుల నరేష్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, పవన్ గుప్తా, నాగరాజ్, రాజు, శేఖర్, డి. రమేష్ ముదిరాజ్, కే. వాసు బాబు, కే. బాలకృష్ణ, జి. లోకేష్, పి. మహేశ్వర్, ఎస్. మహేందర్, కార్తికేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్లను సైబరాబాద్‌లోనే కొనసాగించాలి: బీజేపీ డిమాండ్

### రాజేంద్రనగర్ బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం

### ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలకు ఇబ్బందులు తప్పవు - పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి జనవరి 10 ( వార్త వేదిక సూర్య):**
గ్రేటర్ హైదరాబాద్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్లను హైదరాబాద్ కమిషనరేట్ పరిధి నుంచి తొలగించి సైబరాబాద్ కమిషనరేట్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఉప్పర్పల్లి లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని సగం ప్రాంతాలు ఇప్పటికే సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఉన్నప్పటికీ, మిగిలిన ప్రాంతాలు మరియు శంషాబాద్ ప్రాంతం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉండటం వల్ల ప్రజలు అనేక పరిపాలనా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోలీసింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అనుమతులు, భద్రత వంటి అంశాల్లో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజలకు తీవ్ర




ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. శంషాబాద్ మరియు రాజేంద్రనగర్ ప్రాంతాలను పూర్తిగా సైబరాబాద్ పరిధిలోకి తీసుకువస్తే మెరుగైన భద్రత, వేగవంతమైన సేవలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలవు తాయని అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సరైన నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గోల్కొండ--గోశామహాల్ ప్రభారి వై. శ్రీధర్, చేవెళ్ల బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లా రెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర మహా లింగం గౌడ్, కోరాని సదానంద్, మొండ్రా కోమరయ్య, జోగు రవి, నందకిషోర్, బతుకు శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ రెడ్డి, సోల్కర్ రెడ్డి, జయనంద్ రెడ్డి, రాజీ రెడ్డి, అడికే జనార్దన్, సాబదా విజయకుమార్, నిఖిల్, సులిగే వెంకటేష్, మహేష్ యాదవ్, సందీప్ ముదిరాజ్, పండు యాదవ్, బొమ్మరాజు నర్సింహ, సీవీ రమణ గుప్తా, సురేష్ ముదిరాజ్, బాబూరావు యాదవ్, వంశీ యాదవ్, జే. రామారావు, చంద్రశేఖర్, రాజశేఖర్ రెడ్డి, శివ తదితర రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల భద్రతా హెచ్చరిక: హైదరాబాద్ సిటీ పోలీస్ సూచనలు

### దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

### అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు వెల్లడి

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 10(వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా నగర ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వస్థలాలకు వెళ్లే అవకాశం ఉన్నందున, ఖాళీగా ఉండే నివాస గృహాల్లో దొంగతనాలు మరియు ఆస్తి సంబంధిత నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీసులు సూచించారు. పోలీస్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలను సూచించారు. ఇల్లు వదిలి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు మరియు గ్రిల్స్ అన్నింటికీ బలమైన తాళాలు వేయాలి. ప్రధాన ద్వారం తాళం బయటకు కనిపించకుండా తెరలు (కర్టెన్స్) వాడటం మంచిది. విలువైన వస్తువులు: నగదు, బంగారు ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి. పొరుగువారికి సమాచారం: మీరు ఊర్లో లేని విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువులకు తెలిపి, ఇంటి పరిసరాలపై నిఘా ఉంచమని కోరాలి.

**సోషల్ మీడియా జాగ్రత్త:** మీ ప్రయాణ ప్రణాళికలు, ఫోటోలు లేదా ఇల్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపే సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల్లో పంచుకోకూడదు. సాంకేతిక భద్రత: సీసీటీవీ (సీసీటీవీ) కెమెరాలు, అలారం వ్యవస్థలు సరిగ్గా పనిచేస్తున్నాయని నిర్ధారించు కోవాలి. వీలైతే ఆటోమేటిక్ టైమర్ లైట్లను అమర్చుకోవాలి.
**అపార్ట్‌మెంట్ భద్రత:** గేటెడ్ కమ్యూనిటీలు



మరియు అపార్ట్ మెంట్లలో వాచ్‌మెన్లు/సెక్యూరిటీ సిబ్బంది అపరిచిత వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.

### పోలీసుల నిరంతర గస్తీ:

పండుగ సెలవుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాత్రి గస్తీ, పెట్రోలింగ్ మరియు సీసీటీవీ పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే 'డయల్ 100' కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ?ప్రజలందరూ ఈ భద్రతా సూచనలను పాటించి, క్షేమంగా పండుగ జరుపుకోవాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## ఎనిమిదేళ్ల నిరీక్షణకు తెర

### ఆదర్శ కాలనీ ప్లే గ్రౌండ్‌ను శుభ్రం చేయించిన ఎన్ఎస్‌యూఐ నాయకుడు బి. మహేష్ గౌడ్



**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 10 (వార్త వేదిక సూర్య):**
మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో గల జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్ దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత ఎనిమిదేళ్లుగా అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన ఈ మైదానాన్ని స్థానిక కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకుడు బి. మహేష్ గౌడ్ చొరవతో శుభ్రం చేయించారు. పరిశ్రమల మధ్య ఉన్న ఈ మైదానం సరైన పర్యవేక్షణ లేకపోవడంతో చెత్తాచెదారానికి నిలయంగా మారింది. డ్రైనేజీ నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో అటు క్రీడాకారులు, ఇటు స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇది అసాంఘిక కార్యకలాపాలకు కూడా అడ్డాగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దయనీయ స్థితిని గమనించిన బి. మహేష్ గౌడ్, సమస్యను ఆధారాలతో సహా జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్, తక్షణమే మైదానాన్ని శుభ్రం చేయాలని శానిటేషన్ విభాగాన్ని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టి, మైదానంలోని వ్యర్థాలను తొలగించి చదును చేశారు. అలాగే, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బి. మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. "యువతకు క్రీడా మైదానాలు ఎంతో ముఖ్యం. ఎనిమిదేళ్లుగా ఒక మంచి మైదానం చెత్తకుప్పగా మారడం విచారకరం. అధికారుల స్పందనతో ఈరోజు మైదానం మళ్ళీ అందుబాటులోకి వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్ఎస్‌యూఐ ఎప్పుడూ ముందుంటుంది" అని పేర్కొన్నారు. తమ సమస్యను పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు, యువత మహేష్ గౌడ్‌కు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.







## నేటికీ సోమనాథ్ ఆలయ ధ్వంసానికి వెయ్యేళ్లు.. మంచిరేవులలో ఘనంగా అభిషేకం

**మైలర్ దేవ్ పల్లి జనవరి 10 ( వార్త వేదిక సూర్య):**
మొదటి జ్యోతిర్లింగమైన సోమనాథ్ ఆలయంపై మహమ్మద్ గజనీ దాడి చేసి నేటికి వెయ్యి ఏళ్లు (1026 - 2026) పూర్తవుతున్న సందర్భంగా, కేంద్ర మరియు రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు నార్సింగి మున్సిపా లిటీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉదయం మంచిరేవుల లోని మచిలీశ్వర స్వామి దేవాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్ ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై, స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిని, ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆంజన్ కుమార్, తోకల శ్రీనివాస్ రెడ్డి, సంగప్ప, నరేందర్ రెడ్డి, భీమర్జున్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, బండ్లగూడ అధ్యక్షులు మహేష్ యాదవ్, నాయకులు బిక్షపతి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, బ్రాహ్మచారి, అనిల్, జైపాల్ రెడ్డి, చెన్నయ్య, కృష్ణ, రాజేశ్వర్, శేఖర్ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# శ్రీ గాయత్రి కాలేజీలో సంక్రాంతి రంగోలి పోటీలు

**చౌటుప్పల్ జనవరి 10 (వార్తావేదిక సూర్య):** చౌటుప్పల్‌లోని శ్రీ గాయత్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం వివిఆర్ ఫంక్షన్ హాల్ లక్కారంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " ఈ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి నిదర్శనం. ముగ్గులు మన జీవితాల్లో శుభాన్ని, సిరులను, ఆనందాన్ని తెస్తాయి. ఈ పోటీలో విద్యార్థినులు ప్రతి ఒక్కరూ తమ సృజనాత్మకతను, కళానైపుణ్యాన్ని, సాంప్రదాయాన్ని పండుగ స్ఫూర్తిని ప్రదర్శించారు., తాము వేసే ముగ్గులలో గెలిచినా, ఓడినా మనం ఏం నేర్చుకున్నాం అన్నదే ముఖ్యం. అలాగే చౌటుప్పల్ లో కళాశాల స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అయినవని మన కళాశాల లో చదివిన ఎందరో విద్యార్థిని విద్యార్థులు డాక్టర్స్ గాను, ఇంజనీర్లు గాను,అకౌంటెంట్లుగాను మరియు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నారు. శ్రీ గాయత్రి కాలేజీ అంటే ఉత్తమ విద్య మరియు క్రమశిక్షణకు మారుపేరుగా శ్రీ గాయత్రి కాలేజీ నిలిచిందని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవభావం తో కాలేజీని నడుపుతున్నామని ఆయన తెలిపారు. రాబోయే వార్షిక పరీక్షలు మరియు జాతీయ



స్థాయి పరీక్షలు ఐన నీట్ , జె ఈ ఈ లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అని తెలిపారు"

శ్రీ గాయత్రి కళాశాల చైర్మన్ శ్రీ బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్ మొత్తం విద్యార్థులు మరియు యువత చేతులలో ఉ ఉన్నదని విద్య వల్ల విద్యార్థుల జీవితాన్ని మార్చుకోవచ్చు. చదువులో రాణిస్తే గౌరవం మరియు డబ్బు వాటంతట అవే వస్తాయని తెలిపారు. సమయం బంగారం లాంటిదని ఒక్క నిమిషం కూడ వృధా చేయవద్దని,

చెడు వ్యసనాలకు బానిసలూ మరియు జీవితాలను అంతం చేసుకోవద్దు అని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి ఇష్టపడి చదవడం ఒకటే మార్గమని, సమాజానికి ఉత్తమమైన సేవలందిస్తూ మీకు, మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు

విద్యార్థులు వేసిన ముగ్గులు సమాజం పైన వారికీ ఉన్న అవగాహనను తెలియజేసింది అన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేసారు.

విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు భోగి మంటలు వేసి ఆటపాటలతో ,నృత్యాలతో కన్నుల విందు చేశారు

ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయాకర్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు మరియు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ ఆధ్యాపకులు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాందాస్ తండాలో సంక్రాంతి క్రికెట్ సంబరాలు

**- 'రాందాస్ తండా ప్రీమియర్ లీగ్ ప్రారంభం**

**- ముఖ్య అతిథులుగా నాంపల్లి సీఐ రాజు, ఎస్ఐ కే లింగారెడ్డి, తాసిల్దార్ దేవాసింగ్**

**నాంపల్లి, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రాందాస్ తండా గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భారీ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 'రాందాస్ తండా ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహించే ఈ పోటీలు ఈ నెల 12-01-2026న ప్రారంభం కానున్నాయి.

బహుమతుల వివరాలు:

ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నారు.

ప్రథమ బహుమతి: 15,116/- (దాత: మేగావత్ కృష్ణ)
ద్వితీయ బహుమతి: 10,116/- (దాత: సభావత్ సర్దార్)
తృతీయ బహుమతి: 5,116/- (దాత: సభావత్ శ్రీనివాస్)

ఈ క్రీడా వేడుకకు ముఖ్య అతిథులుగా నాంపల్లి సి.ఐ. డి. రాజు గారు, ఎస్.ఐ. లింగారెడ్డి గారు, మరియు తహశీల్దార్ దేవ్ సింగ్ గారు హాజరుకానున్నారు.

జట్టు ఎంట్రీ ఫీజు 999/- గా నిర్ణయించారు.

జట్టులోని క్రీడాకారులు అందరూ ఒకే గ్రామానికి చెందిన వారై ఉండాలి.

క్రీడాకారులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాలి.

ఈ నెల 11-01-2026 సాయంత్రం 4:00 గంటలకు డ్రా తీయబడుతుంది.



పెద్దపురం, బండ్లగూడెం, బోయగూడెం, నెవిళ్ళగూడెం, రాయికుంటతండా, రాందాస్ తండా, జాన్ తండా, దొరనిగడ్డ తండా, నర్సింహులగూడెం గ్రామాల జట్లు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.

# గాంధీజీలో పాఠశాలలో అలరించిన సంక్రాంత్రి సంబరాలు

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసలు**

**నాంపల్లి జనవరి 10(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు రంగురంగులతో ఆటపాటలతో విద్యార్థుల హరిదాసు వేషధారణలో సంక్రాంతి పండుగకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటిముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటలు వెలిగించి ఆ మంటల్లో పిడకలు వేసి,ఆ



పిడకల భస్మాన్నీ నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చెడు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగి మంటల్లో వేయాలన్నారు. అదేవిధంగా రేగి పండ్లను నీళ్ళలో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని, పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన




విద్యతోపాటు, ఆటపాటలతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కోడి ప్రీతి, కోడి శృతి, డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# సంక్రాంతి పండుగ..నేషనల్ హైవేపై కట్టుదిట్టమైన చర్యలు

**డ్రోన్ పర్యవేక్షణతో ప్రత్యేక నిఘా**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ , జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, పర్యాటకుల రాకపోకలతో నేషనల్ హైవే రహదారులపై ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంతరాలు కలగకుండా జిల్లా పోలీస్ శాఖ సమగ్ర కార్యాచరణ అమలు చేస్తోందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పరిధిలోని నేషనల్ హైవే వెంబడి ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు అదనపు ట్రాఫిక్ పోలీసులు, క్యూఆర్‌టీ బృందాలు, హైవే పెట్రోలింగ్ వాహనాలను మోహరించామని తెలిపారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు, జంక్షన్లు, టోల్ ప్లాజాలు, ధాబాలు, హోటళ్ల వద్ద ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ నేషనల్ హైవే పై ట్రాఫిక్ పరిస్థితిని రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. డ్రోన్‌ల ద్వారా రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడికి వెంటనే ట్రాఫిక్ సిబ్బందిని పంపి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్డుపై వాహనాలు నిలిపివేయడం వంటి ఉల్లంఘనలను డ్రోన్ పర్యవేక్షణ ద్వారా గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భారీ వాహనాల రాకపోకలను సమయానుసారం నియంత్రించడం, అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేయడం, వాహనాలు చెడిపోతే వెంటనే రోడ్డుపై నుంచి తొలగించేందుకు క్రేన్‌లు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, అతివేగంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,

"సంక్రాంతి పండుగను ప్రజలు సుఖశాంతులతో, సురక్షితంగా జరుపుకునేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి అప్రమత్తతతో పనిచేస్తోంది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పోలీస్ సిబ్బందికి సహకరించాలి. అలా చేస్తే నేషనల్ హైవే పై ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాఫీగా సాగుతుంది" అని తెలిపారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ 100 నంబర్ సంప్రదించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నాంపల్లిలో ఘనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నాంపల్లి జనవరి 10(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రం నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు, నాయకుల మధ్య రవీందర్ రెడ్డి గారు కేక్ కట్ చేసి తన పుట్టినరోజు వేడుకలను వేడుకల్లో భాగంగా కార్యకర్తలు బాణసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు మహిళా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.










# సంక్రాంతి ముగ్గులు తెలుగు వారి సాంప్రదాయానికి, పండుగ శోభకు ప్రతికలు

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య రాజు**

**చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య రాజు పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంక్రాంతి ముగ్గులు (రంగోలి) తెలుగు వారి సాంప్రదాయానికి, పండుగ శోభకు ప్రతీకలు అని అన్నారు. భోగి నుండి కనుమ వరకు ఇళ్ల ముందు వేసే రంగురంగుల చుక్కల ముగ్గులు, గొబ్బెమ్మలు, పూల అలంకరణలు సిరిసంపదలను, ఆహ్లాదాన్ని సూచిస్తాయని తెలిపారు. ఇవి రైతులకు కొత్త పంట వచ్చిన ఆనందాన్ని, కుటుంబ ఐక్యతను మరియు ప్రకృతికి కృతజ్ఞతను తెలుపుతాయని అన్నారు. ఇలా ఇంత చక్కటి కార్యక్రమాన్ని విద్యార్థులతో ముందస్తుగా నిర్వహించిన ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కే వి బి కృష్ణారావును ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం రంగోలిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అంబిటాస్ స్కూల్లో ఓపెన్ హౌస్

**చౌటుప్పల్ జనవరి 10 వార్తా వేదిక సూర్య.** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అంబిటాస్ స్కూల్లో శనివారం ఓపెన్ హౌస్ అనే ఒక ప్రత్యేకమైన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రమేష్ గురూజీ పేరు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి విద్యార్థుల తల్లిదండ్రుల గురించి మాట్లాడుతూ ధ్యానం మౌనం ఆధ్యాత్మిక యొక్క అర్థాన్ని వివరించారు అలాగే నేటి వ్యవస్థలో తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో మంచిగా చూసుకోవాలని వారి అవసరాలను తీర్చాలని తల్లిదండ్రులకు ప్రతిరోజు సేవ చేయాలని తల్లిదండ్రులే మొదటి దైవం అని తెలిపారు విద్యార్థులు వారి తల్లిదండ్రుల కు



పాద పూజ చేశారు స్కూల్ చైర్మన్ శ్రీ కె జైపాల్ రెడ్డి డైరెక్టర్ పి శ్రీకాంత్ రెడ్డి జ్యోతి ప్రయోజనాలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్ అంబిక మరియు విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొంటారు.

# 24 గంటల్లో హామీని నెరవేర్చిన ఈఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్

**నాంపల్లి జనవరి 10(వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇచ్చిన హామీని 24 గంటల్లోనే పూర్తి చేసి తన మాటను నిలుపుకున్నారు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు ఈ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఒక్క రోజులోనే మీ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా శనివారం బోరుబండిని పంపించి కళాశాలలో 300 ఫీట్ల మేర బోరును వేయించారు. నీరు సమృద్ధిగా పడటంతో కళాశాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ , సిబ్బంది ఈ ఎల్ వి భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దామెర సహదేవ్, పానగంటి మహేష్ గౌడ్, తల్లోజు ప్రవీణ్ , నలిమెల నరేష్, కళాశాల అధ్యాపకులు, మొగుదల నరసింహ, ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు





## జాగృతి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య:**
స్థానిక జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను అంగ రంగ వైభవం గా నిర్వహించారు. జాగృతి కళాశాలలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా రంగవల్లుల పోటీలు, మెహందీ ఆర్ట్, భోగి మంటలు మరియు గాలి పటాలను ఎగురవేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్ర అలంకరణాలతో కనుల విందు చేసారు. రంగవల్లుల పోటీలో పాల్గొన్న విద్యార్థునులకు కళాశాల డైరెక్టర్. నాగేందర్ బహుమతులను ప్రదానం చేసారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలను ప్రిన్సిపాల్. మల్లేశం , వైస్ ప్రిన్సిపాల్ ఏ. మణిపాల్ రెడ్డి ప్రారంభించారు. డీజే పాటలకు విద్యార్థులు నృత్యాలు చేస్తూ హొరేతిచ్చారు. మెహెంది ఆర్ట్ ను కూడా విద్యార్థులు చూడ ముచ్చటగా ప్రదర్శించారు. విద్యార్థులు గాలి పటాలతో సందడి చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం, డైరెక్టర్ నాగేంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ , నవీన్, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రచార జాతను జయప్రదం చేయండి

**బిజెపి సర్కార్ హక్కులను నాశనం చేసే చట్టాల రద్దుకై**

**భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల అధ్యక్షుడు రెవళి యాదయ్య**

**నాంపల్లి జనవరి 10(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం కేంద్రం నుండి నాంపల్లి మండల వ్యాప్తంగా జరిగే సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగే ప్రచార జాతను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య



అన్నారు కార్మికులకు నాలుగు లేబర్ కోడ్లు ఎంత ప్రమాదకరమో అదే విధంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మార్చటానికి బిజెపి సర్కార్ ఎలా చూస్తుందో తెలియజేయడానికి మరియు రైతులను ఇబ్బందుల్లో నెట్టే విద్యుత్ సంస్కరణ బిల్లులు రద్దుకై జరిగే ప్రజలంతా కార్మికులంతా పాల్గొని ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలకు తెలియజేయడానికి మూడు సంఘాల సమన్వయంతో వెళు తున్నామని జాతను జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అన్నేపాక రమణయ్య, బూరుగుల రాములు, మారిపాక అంజయ్య,రేవెల్లి అనిల్ , ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వంభర వి3 ఛానల్, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ ఎంబడి రమేష్

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పులిమామిడి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో విశ్వం భర వి3 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచి ఎంబడి రమేష్ పాలకవర్గం. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ విశ్వంభర జ3 న్యూస్ ఛానల్ మంచి వార్తలు రాస్తూ నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రజలలో మంచి స్పందన లభించి ప్రజలకు



సరైన టైంలో న్యూస్ వస్తుంది జ3. ఛానల్ విశ్వంభర పేపర్ చైర్మన్ కాచం సత్యనారాయణ సార్ కి మా మహేశ్వరం రిపోర్టర్ నాగేష్ కి విశ్వంభర. జ3 ఛానల్ సంస్థకు సర్పంచ్ రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ రాములు . సెక్రటరీ రాజు. వార్డ్ మెంబర్స్ రవి గౌడ్. మహేష్. సాయి. రిపోర్టర్స్ ఐడి టీవీ రిపోర్టర్ రాజేశ్వరి గౌడ్. ప్రజా కలం రిపోర్టర్ తడక నరసింహ. అక్షర విజేత రిపోర్టర్ చంద్రశేఖర్. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుల్లాయిగూడెంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**ఆత్మకూరు(ఎం), జనవరి 10 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గ్రామ సర్పంచ్ రామలింగయ్యతో కలిసి శనివారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, మత్స్యగిరి,జిల్లా నాయకులు బొట్టు అబ్బయ్య, ఇంద్రారెడ్డి,సత్యనారాయణ, పాండు రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్ కుమార్, ఉప సర్పంచ్ తండ రమేష్,మండల నాయకులు బండి ఉప్పలయ్య,కోల సోమేష్, పొడుగు వెంకటేష్, మణికాంత్ టోర్నీ నిర్వాహకులు సుభాష్ రెడ్డి, మహేష్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**బాగ్‌లింగంపల్లి జనవరి 10 (వార్త వేదిక సూర్య)**
తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు సుందరయ్య కళానిలయం టీపీస్క్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎండి చాంద్ పాషా అధ్యక్షత వహించారు..
ముఖ్యఅతిథిగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మ్ వి రమణ గారు, కో కన్వీనర్ పైళ్ల ఆశయ గారు
బ్యాండ్ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు గారు ఉపాధ్యక్షులు గరుడ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మడిపెద్ది వెంకన్న ఏమురుల శంకర్
వరంగల్ రూరల్ కార్యదర్శి పోడేటి రాజు ముషీరాబాద్ జోన్ నాయకులు మురళి అంబర్పేట నాయకులు సాయి హుస్సేన్ శంకర్ వెండి బాబు తదితరులు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు
ముఖ్య అతిథిగా హాజరైన ఎం.వి.రమణ గారు మాట్లాడుతూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సందర్భంగా కళాకారులందరికి శుభాకాంక్షలు తెలియ చేశారు బ్యాండ్ కళాకారులకు ప్రభుత్వం ఐడెంటి కార్డులు పింఛన్లు సంక్షేమ పథకాలు అమలు పరచాలంటే ఫెడరేషన్ ఏర్పాటు కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు కళాకారులకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేయాలని రోడ్డు ప్రమాదంలో గాయపడిన




మరణించిన కుటుంబాలను 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని ఇందుకు ప్రభుత్వం బ్యాండ్ కళాకారులకు బడ్జెట్ కేటాయించాలని కోరారు గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధ కళాకారులకు ఎకరం నుండి మూడు ఎకరాల వరకు భూ పంపిణీ చేయాలని కోరారు
గుమ్మడి రాజు నాగరాజు మాట్లాడుతూ
ప్రభుత్వంపై మన ప్రభావం పడాలంటే సంఘం అన్ని జిల్లాల్లో విస్తరణ కమిటీలు మండల కమిటీ నుండి జిల్లా కమిటీ వరకు వేసుకొని రాష్ట్ర కమిటీ ఏ పిలిపించిన జయప్రదానికి సన్నద్ధమై ఉండాలని కోరారు కొన్ని జిల్లాలు గత రెండు నెలలుగా పెళ్లిళ్లు లేకుండా సమయం దొరికినప్పటికీ సంఘ నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు
వచ్చే మార్చి బడ్జెట్ సమావేశాల ముందు హైదరాబాదులో ఒక మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు
ఫిబ్రవరిలో ఈ మీటింగ్ కు అన్ని జిల్లాలు సహకరించి జయప్రదానికి కృషి చేయాలని అన్నారు అదేవిధంగా
క్యాలెండర్ కు సహకరించిన పెద్దలకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు.

## రామచంద్రగూడ గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా కృషి చేస్తా..

**రామచంద్రగూడ గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించిన రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్**

**ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్**

**సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్**

**మహేశ్వరం, జనవరి 10, వార్త వేదిక సూర్య):**
రామచంద్ర గూడ గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా కృషి చేస్తానని రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్,ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్ అన్నారు.
మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే నూతన ట్రాన్స్ఫార్మర్ను రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్ ఏర్పాటు చేయించారు. రామచంద్రగూడ గ్రామంలో విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామ సమస్యలను పరిష్కారం చేస్తామని ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామ ప్రజలు మా దృష్టికి తీరుస్తారావాలని సర్పంచ్
దేవి తవుర్య నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్, ఉప సర్పంచ్



భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్, సేవియా నాయక్, అభిలాష్ కుమార్ గౌడ్, రవికుమార్, శంకర్ నాయక్, శీను, చాన్ పాషా, మాంగ్య నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**ఎల్ బి నగర్, జనవరి 10(వార్త వేదిక సూర్య):**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి గారి ఆదేశాల మేరకు, మల్కాజిగిరి ఉమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి. టి. ఉషారాణి గారి సూచనల మేరకు, మల్కాజిగిరి ఏ.హెచ్.టి.యు. సభ్యులు SI రాములు, SI ఖలీల్, ASI వెంకట్ స్వామి, ASI రంగ రెడ్డి, భౌజ రజిత మరియు అబ్దుల్లాపూర్మెట్ స్మైల్ టీం సభ్యులు ఆపరేషన్ స్మైల్-XIIలో భాగంగా అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాల, బాలికలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 ఏండ్ల లోపు వారిని పనిలో పెట్టుకోవడమంటే వారి హక్కులను హరించడమేనని మరియు వారి విద్యా, ఆరోగ్య భద్రత పై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు వివరించారు. బాలల హక్కులపై అవగాహన లేని వ్యాపారస్తులు మైనర్ బాల, బాలికలను పనిలో పెట్టుకుంటే వెంటనే వారిని పనిలో నుండి తొలగించి వారి హక్కులను కాపాడాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలల హక్కుల విషయంలో విద్యా, వైద్య పరంగా ఆదుకోవడానికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయని వారు వివరించారు. ఇండ్లలో బాల, బాలికలచే పని నిర్మూలించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో




చేయించుకునే యజమానులు కూడా వారిని స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆశ్రమాలకు లేదా వారి తల్లి, దండ్రులకు అప్పగించాలని సూచించారు. మరియు బాల కార్మిక వ్యవస్థను ఏ.హెచ్.టి.యు. యస్.ఐ.లు, వనస్థలిపురం స్మైల్ టీం సభ్యులు, వనస్థలిపురం పరిసర ప్రాంతాల వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **గ్రామంలో ఎక్కడ చెత్త లేకుండా చూడాలి**
- **గ్రామంలో రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్**
- **ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్**
- **సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్**

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**
రామచంద్రగూడ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్,ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్,సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్ అన్నారు.
మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామంలో ఎక్కడ చెత్తా చెదారం లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని లక్ష్యంతో రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్ తోపాటు ఉప సర్పంచ్ పాలకవర్గం కలిసి గ్రామంలో రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. అదేవిధంగా గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని గ్రామ ప్రజలకు కూడా ఇష్టానుసారంగా చర్చ వేయకుండా ఒకే చోట వేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయని సర్పంచ్, ఉప సర్పంచ్ తెలిపారు.
రామచంద్ర గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తామని సమస్యలు లేని గ్రామగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని



సర్పంచ్ దేవి తవుర్య నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రగూడ సర్పంచి దేవి తవుర్య నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్, సేవియా నాయక్, అభిలాష్ కుమార్ గౌడ్, రవికుమార్, శంకర్ నాయక్, శీను, చాన్ పాషా, మాంగ్య నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**